# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 19 మే 2025


## మహానాడు సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా

**మైదుకూరు, మే 18, ప్రభాతవార్త:**

కడపలో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇంచార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మహానాడు విజయవంతం కోసం శాఖలను ఏర్పాటు చేసి, ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు తీసుకోవడం తో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.



## చాందిని బండ్లను ప్రారంభించిన మంత్రి

**చిన్నమండెం, మే 18 ప్రబాత వార్త :**



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం చిన్నమండెం మండలం, కలిబండ కస్పా నందు ఆక్కుల్ రెడ్డి ఆహ్వానం మేరకు పాలెటమ్మ జాతరలో, చాకిబండ గ్రామం రెడ్డివారిపల్లి గ్రామంలో గ్రామస్థుల పిలుపు మేరకు యల్లమ్మ తల్లి జాతర లో చాందిని బండ్లకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ప్రజలందరినీ చల్లంగా చూడమ్మ అంటూ పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా కలిబండలో అకుల్‌రెడ్డి, చాకీబండ రెడ్డివారిపల్లి గ్రామప్రజలు మంత్రివర్యులకు బానసంచాలు, గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

# ప్రభుత్వ స్థలం కబ్జా

- మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో కబ్జా
- ప్రభుత్వ స్థలాలకు ఇంటి పన్ను కరెంటు బిల్లు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజలు
- ప్రభుత్వ స్థలాలు రక్షించాలని వినతి







**బద్వేలు, మే 18, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఎక్కడా జరగని కబ్జాలు బద్వేలులో జరుగుతున్నాయని వీటిపైన నిఘా పెట్టి ప్రభుత్వ స్థలాలు కాపాడాలని బద్వేలు పాదయాత్రలో నారా లోకేష్ ప్రత్యేక దృష్టిపెట్టారు. అనంతరం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కబ్జాల జాబితాను సిద్ధం చేయాలని స్థానిక టీడీపీ నాయకులకు తెలిపినా వారు నిర్లక్ష్యంగా ఉండడం వలన రోజురోజుక బద్వేలులో కబ్జాల పర్వం కొనసాగుతోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుంటే స్థానిక అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం శోచనీయం. పట్టణంలోని మడకలవారిపల్లె పంచాయతీ సర్వేనెంబరు 958/2లో కోట్లరూపాయలు విలువచేసే సుమారు 15 సెంట్లు స్థలాన్ని పట్టపగలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకునే నాథుడేలేడు. సిద్దవటం రోడ్డులోని సాయిబాబా గుడికి వెళ్లే తెలుగుగంగ కాలనీ గేటుకు ఆనుకుని ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నార. గతంలో కొంతమంది అధికారులనిర్లక్ష్యం వలన ప్రభుత్వ స్థలం ఉన్నా వాటిని పట్టించుకోకపోవడంతో అక్కడున్న కొంతమంది ఆక్రమించి రూములునిర్మించి హక్కులు కల్పించే ప్రయత్నం చేశారు. దీనికితోడు ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన నిర్మాణాలకు ఇంటిపన్నులు ఇవ్వకూడదని తెలిసినా మాముళ్లు తీసుకుని ఇంటిపన్ను వేయగా దీనిని ఆదారం చేసుకుని కబ్జాదారులు కరెంటు మీటరు తెచ్చుకోవడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం చిన్న రూము నిర్మించుకున్న కబ్జాదారులు ఈ రోజుపూర్తి స్థాయిలో 15 సెంట్లు ఆక్రమించేందుకు గత వారం రోజులుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఎవరికీ తెలియదులే మా ఆధినంలో ఉంది కదా ఆక్రమించుకుంటే మాకు అడ్డువచ్చే వారు అనే ధీమాతో వారు చేసిన ప్రయత్నం అధికారుల దృష్టికి వెళ్లింది. గత వారం రోజుల క్రితం ఆర్డీవో చంద్రమోహన్ కొంతమంది ఎ్రియాదు మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి ప్రభుత్వ స్థలంగా గుర్తించి అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి తహాశీల్దారు, వీఆర్వోలు పట్టించుకోవడం లేదని తెలిసింది. ఇదిలా ఉంటే కొంతమంది స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.అయినప్పటికీ కబ్జాదారులలో ఎలాంటి స్పందన లేదు. మమ్మల్ని ఆపేవారు ఎవరు లేరనే ధీమాతో, స్థానిక అధికారుల అండదండలతో కబ్జా జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ఒక సెంటు స్థలంలో పేదవాడు ఆక్రమించుకుంటే స్థానికంగా ఉండే రెవెన్యూ సిబ్బంది నుంచి పై స్థాయి అధికారుల వరకు పరుగులు పెట్టి వారిపై దౌర్జన్యం చేసే వీఆర్వోలకు ఇన్ని కోట్ల రూపాయలు కబ్జా జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే అధికారులు కూడా ఆ కబ్జా దారులకు వత్తాసుపలుకుతున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు ఒక్క సెంటు స్థలం కూడా దొరకని పరిస్థితి ఏర్పడినపుడు అప్పుడు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అంతేగాక ఈ మధ్యకాలంలో మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ స్థలాలన్నింటిని గుర్తించి వాటిని స్వాధీనం చేసు కున్నట్లు ప్రచారం చేస్తున్నారు తప్ప మున్సిపాలిటీకి కూత వేటుదూరంలో ఉన్న ఈ స్థలం కబ్జా ఎందుకు కనపడలేదని ప్రజలు మండిపడుతున్నారు. అటు రెవెన్యూ అధికారులు, ఇటు మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వలనే పట్టణంలోని ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాదారుల కబంధహస్తాలలో ఉన్నాయి. వీటన్నింటికి రాజకీయాలు ముడిపడడం వలన ప్రభుత్వ స్థలాలు అధికారులు స్వాధీనం చేసుకునే పరిస్థితి లేకపోతుంది. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని అక్కడ హెచ్చరిక బోర్డు వేసి భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ బావిలోని దూసుకెళ్లిన కారు

ముగ్గురు మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు.



ప్రమాదానికి గురైన బావి

**పీలేరు మే 18 ప్రభాతవార్త:**

కర్ణాటక రాష్ట్రం చింతామణి పరిసర గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు కేటరింగ్ నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు వీరందరూ పీలేరులో కేటరింగ్ నిర్వహించడానికి ఒప్పుకున్నారు తమిళనాడు రాష్ట్రం హోసూరులో క్యాటరింగ్ నిర్వహించి ఆదివారం అర్ధరాత్రి12 గంటల ప్రాంతంలో పీలేరు బయలుదేరారు మరో 10 నిమిషాలు ప్రయాణిస్తే పీలేరుకు చేరుకుంటారు ఈ క్రమంలోనే నిద్రమత్తు ఆవహించడంతో వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కనే ఉన్న పాడుబడ్డ వ్యవసాయ బావిలోకి దూసుకెల్లడంతో ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. పీలేరు సీఐ యుగంధర్ కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు హుసూరు నుంచి ఐదుగురు వ్యక్తులు పీలేరులో క్యాటరింగ్ నిర్వహించడానికి ఆదివారం రాత్రి 12 గంటలకు కారులో బయలుదేరారు. మరో పది నిమిషాల్లో అనుకున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఈ క్రమంలో పీలేరు మండలం బాలంవారిపల్లె పంచాయతీ కురవపల్లె సమీసంలోకి రాగానే 4 గంటల ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కనే ఉన్న పాడుపడ్డ వ్యవసాయ బావిలోకి దూసుకొంది. బావిలోకి దూకిన కారు తలకిందలై పూర్తిగా నీటిలో మునిగిపోయింది. వీరిలో కారు వెనుక సీట్లో కూర్చొన్న ఇద్దరు వ్యక్తులు సాహసించి కారు అద్దాలు పగలకొట్టి బయటపడగలిగారు. మిగతా ముగ్గురు బయటకు వచ్చే క్రమంలో ఊపిరాడక కారులో ఇరుక్కుని మృతి చెందారు మృతి చెందిన వారిలో

చింతామణి చాంద్రహల్లి గ్రామానికి చెందిన శివానంద (45) కారులో చిక్కుకుని మృతి చెందాడు. ఇతనికి భార్య కవిత(40), చందన (17), భార్గవ్(15) ఇద్దరు పిల్లలు ఉన్నారు. సొలుగుటూరు గ్రామానికి చెందిన లోకేశ్(40) ఉండగా ఇతనికి భార్య చందన (35) అమూల్య (10), బాస్కర్(8) అనే పిల్లలు ఉన్నారు. .. కోలారు జిల్లా పొగుటూరుకు చెందిన చలపతి(48) మృతి చెందగా ఇతనికి భార్య చైత్ర(45), వినీత్ (15), వినీత(13) ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాలను మరణోత్తర పరీక్షల నిమిత్తం పీలేదు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేదుకున్న మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపించడాన్ని చూపరులను కుటతడి పెట్టించాయి .బావిలోకి దూసుకెళ్లి నీటిలోనే తిరగబడిన కారులోంచి శాంద్రహళ్లి చిక్బల్లాపూర్కు చెందిన తిప్పారెడ్డి(43), సునీల్(23) సాహసించి కారు వెనుక అద్దాలు పగలగొట్టి బయటపడి మృత్యుంజయులుగా మిగిలారు. వీరు బయటపడడంతో ఈ ప్రమాదం వెలుగుచూసింది లేదంటే బావిలో నీరు అయిపోతే గాని కారు పడిన సంఘటన తెలిసేదికాదు.

కారులోంచి బయటపడ్డ ఇద్దరు వ్యక్తుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక గ్రామస్థులు సహాయక చర్యలు చేపట్టారు. రైతులు స్వచ్ఛందంగా మోటార్లు అమర్చి నీటిని తోడారు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు, అగ్రామ ప్రజలు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నాడు. మోటార్ల ద్వారా నీటిని తోడేయడంతో పోలీసులు క్రేన్ సాయంతో కారును బయటకు తీసి అందులో ఉన్న మృతదేహాలను వెలికి తీశారు. సమాచారం అందుకున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలకు నివాళి అర్పించి ఆర్థికంగా తక్షణ సాయం అందించారు.



## మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కడప, మే 18 :ప్రభాతవార్త:**





మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మహానాడు సందర్భంగా ఆదివారం సహచర మంత్రులతో కడప పట్టణంలోని పబ్బాపురం సమీపంలో నిర్వహించే మహానాడు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28, 29, తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజా ప్రతినిధులు, టిడిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మహానాడు కమిటీ సభ్యులకు సూచించారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహన పార్కింగ్ భోజనం వసతి ఏర్పాట్లు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో నిర్వహించే మహానాడు సభ అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పులివెందుల,మే18,ప్రభాత వార్త:**

ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల నియోజక వర్గంలోని టిడిపి నాయకులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత కోరారు. ఆదివారం కడపలో జరిగే మహానాడు పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడానికి వెళుతూ పట్టణంలోని టీడీపి కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండలాల టిడిపి ఇన్చార్జిలు, నాయకుల తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ లో వర్గ భేదాలు పెట్టుకోకుండా కలిసికట్టుగా సభకు భారీగా తరలి వచ్చేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి, హాజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు రఘునాథరెడ్డి, మద్దూరి వెంకట్రామిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివ మోహన్ రెడ్డి, నల్లారి భాస్కర్ రెడ్డి, ఆక్కుల విజయ్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు. మంత్రి సవితాను బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ సభ్యుడు భాను ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం లో ఉన్న సమస్యలపై చర్చించారు.








## డ్రైనేజీ కాలువ నుండి ఉబుకుతున్న మురుగునీరు

**పెద్దమండెం మే 18 ప్రభాతవార్త**



మండలంలోని బస్టాండ్ కూడలిలో డ్రైనేజీ కాలువను సక్రమంగా కట్టకపోవడంతో నీరు ఉబుతూ బస్టాండ్ కూడలిలో ఏరులై పారుతుంది దీంతో దుర్వాసన రావడం దోమలు విజ్జుర్మించడం తో వివిధ రకాల బారిన పడి ప్రజలు ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంబంధిత మండల అధికారులు పట్టించుకోలేదని విమర్శలు వెల్లి వెతుకతున్నాయి అలాగే అలాగే జెండా మన వీధి నుండి మురుగునీరు బస్టాండ్ లోని సర్పంచ్ ఇంటి ముందు రా వస్తున్న సర్పంచ్ గాని కార్యదర్శి గాని మండల అధికారి గాని పట్టించుకోలేదని విమర్శలు వెల్లి వెతుతున్నాయి సంవత్సరాలుగా గత కొన్ని సంవత్సరాలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకోలేదు దీంతో దోమలు విశ్రమిస్తున్నాయి కనీసం ఫాగింగ్ కూడా చేయడం లేదు లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.




### రాజంపేట మున్సిపాలిటీకి అమృత్ నిధులతో

# మరళా టెండర్లు ఎప్పుడో ?

### 8నెలల ముందు టెండర్లు... తాజాగా డీపీఆర్ పిలిచేందుకు సన్నాహాలు



పదే పదే వాటర్ పైప్‌లైన్ లీకేజీలు



ఎక్కడ పడితే అక్కడ పైప్‌లైన్ డ్యామేజ్‌తో మరమ్మత్తులు

**రాజంపేట అర్బన్, మే 18, ప్రభాతవార్త:** అధికారుల ఉదాసీనత పాలక వర్గం పట్టించుకోకపోవడం అధికార మార్పిడితో రాజంపేట మున్సిపాల్టీలో అమృత్ పథకం నిధులతో చేపట్టాల్సిన నీటి పథకం పైప్‌లైన్ పనులు మరళా మొదటికి వచ్చాయి. 8నెలల క్రితం టెండర్లు పిలవడం మరళా రద్దు చేయడం జరిగింది. దీంతో రెండో సారి డీపీఆర్ పిలిచి పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రెండో సారి టెండర్లు పిలిచేందుకు ఎంత కాలం పడుతుందో అర్థం కావడం లేదు..

రాజంపేట మున్సిపాల్టీకి కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్-2 ద్వారా గత ఏడాది ఆగస్టులో 30.12కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో సుమారు 50ఏళ్ల క్రితం వేసిన నీటి పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ వేసేందుకు నిర్ణయించి డీపీఆర్ పిలిచారు. డీపీఆర్ తరువాత సెప్టెంబర్‌లో టెండర్లు పిలిచారు. అయితే టెండర్లలో ఒక్కరే పాల్గొనడంతో అప్పటి పురపాలక శాఖ టెండర్లు రద్దు చేసింది. ఆ తర్వాత ఈ పథకం గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇంత లోపు ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. దీంతో పైప్‌లైన్ పనుల టెండర్లు ఆటకెక్కాయి. ఇంతలోపు ప్రతి ఏటా సవరిచిన అంచానలతో అమలు చేసే ఎస్ఎస్ఆర్ రేట్లు కొత్తవి వచ్చాయి. ఫలితంగా మరళా డీపీఆర్ పిలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల అదనపు వ్యయం కూడ పెరిగే పరిస్థితి ఏర్పడింది. రాజంపేట మున్సిపాల్టీ 7.7కిలో మీటర్ల దూరం విస్తరించి ఉంది. పట్టణాన్ని పైప్‌లైన్ ఏర్పాటుచేసేందుకు 4 జోన్‌లుగా విభజించారు. 100ఎంఎం(4ఇంచి) పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటుచేస్తారు. చెయ్యేరు నది నుంచి వస్తున్న నీటిని పట్టణంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసేందుకు అత్తిరాల పథకం ద్వారా వచ్చే నీటిని సరఫరా చేసేందుకు 110ఎంఎం, 280 ఎంఎం, 300ఎంఎం, హెచ్‌డీపీఈ, డీఐ పైప్‌లైను ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతం మున్సిపాల్టీలో 4 ట్యాంక్‌లు ఉన్నాయి. అమృత్ పథకం ద్వారా 800కేఎల్ నీటి సామర్థ్యంతో ఒక ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్‌ను నిర్మించనున్నారు. మొత్తం పైప్‌లైన్ 77309 మీటర్లు ఏర్పాటుచేసేందుకు గతంలో సిద్ధం చేసిన డీపీఆర్‌లో పేర్కొన్నారు. తాజాగా ఈ దూరం మరింత పెరిగే అవకాశం ఉంది. మున్సిపార్టీలో 8327కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. కొత్త కుళాయి కనెక్షన్‌కే సుమారు 1.70కోట్లు వ్యయం ఉంటుందని అంచనా వేశారు. కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు 17.79కోట్లు అంచనా వేశారు. కొత్త ట్యాంక్ నిర్మాణానికి 1.80కోట్లు వ్యయం అవుతుంది. ఈ విధంగా గతంలో డీపీఆర్ సిద్ధం చేశారు. కొత్త పైప్‌లైన్ టెండర్ విశయమై పబ్లిక్ హెల్త్ అనంతపురం ఎస్ఈ కృష్ణమోహన్ రెడ్డిని 'వార్త' వివరణ కోరగా కొత్త డీపీఆర్ సిద్ధం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతపురం రీజియన్ పరిధిలో అమృత్ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను ఒకే ప్యాకేజీ కింద సిద్ధం చేసి డీపీఆర్ టెండర్లు పిలుస్తామని వివరించారు. ఈ నేపథ్యంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు సంబంధించి డీపీఆర్ పిలవడం ఆ తర్వాత ఈ టెండర్‌ల ప్రక్రియ పూర్తి చేసి మళ్లా పనులు చేసేందుకు మరొక్కసారి టెండర్లు పిలవాల్సి ఉంది. దీంతో ఇంకా అమృత్ పథకం టెండర్‌ల ప్రక్రియ పూర్తి అయ్యేందుకు ఎన్ని నెలలు పడుతుందో వేచి చూడాల్సి ఉంది.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**ఖాజీపేట, మే 18, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఖాజీపేట మండలం తవ్వారిపల్లె గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఉత్సవాలలో భాగంగా 22వ తేది గురువారం నాడు అర్చకులు లక్ష్మీ మధుసూధన శర్మ గారి ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు పంచామృత అభిషేకము, 8గంటలకు ప్రత్యేక పూల అలంకరణ, తొమ్మిది గంటలకు తీర్థ ప్రసాద వితరణ, 10గంటలకు నవగ్రహ పూజ గణపతి హోమం మరియు సాయంత్రం 7గంటలకు స్వామి వారి గ్రామోత్సవం ఉండునని, మధ్యాహ్నం 12గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశామని అలాగే సాయంత్రం 7గంటలకు గ్రామోత్సవం ఉంటుందని కమిటీ చైర్మెన్ సందుల నాగ శివారెడ్డి తెలియజేశారు. గురువారం ఉదయం 7గంటల నుండి సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 40వేలు, రెండవ బహుమతిగా 30 వేలు, 3వ బహుమతిగా 20వేలు, 4వ బహుమతిగా 10వేల రూపాయలు, 5వ బహుమతిగా 8వేలు, ఆరవ బహుమతిగా 5వేలు, 7వ బహుమతిగా 3వేలు, 8వ బహుమతిగా 2వేల రూపాయలు అందజేయనున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ చైర్మెన్ సందుల శివానంద రెడ్డి, కార్యవర్గ సభ్యులు తిప్పిరెడ్డి వీరారెడ్డి, తిప్పిరెడ్డి లక్ష్మీ రెడ్డి, చిన్న వీరన్న, ములపాక నరసింహారెడ్డి, జంపన శేశారెడ్డి, సందుల నాగిరెడ్డి, కాటయ్య గారి రామచంద్రారెడ్డి, సందుల రామిరెడ్డిలు పాల్గొన్నారు.

## పుస్తక పరిచయ సభకి ఆహ్వానం

**ఖాజీపేట, మే 18, ప్రభాతవార్త:** ఖాజీపేట మండలం తుడుములదిన్నే గ్రామానికి చెందిన రచయిత ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన 'రామాయణ, భారత, భాగవతాల్లో కొన్ని పాత్రలు' అనే పుస్తక పరిచయ సభను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 25వ తేది ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీరామకృష్ణ వానప్రస్తాశ్రమం, శ్రీ రామకృష్ణ సేవాసమితి, కడపలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఖాజీపేటలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు, సభాధ్యక్షులుగా శ్రీ లక్ష్మీ బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాబు రెడ్డి, పుస్తక పరియక కర్తగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ జివి సాయి ప్రసాద్, విశిష్ట అతిధులుగా రాయలసీమ గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ రీజనల్ మేనేజర్ జి.వెంకట సుబ్బారెడ్డి, శ్రీ రామకృష్ణ వానప్రస్తాశ్రమం కార్యదర్శి జి.సుబ్బిరెడ్డి, కోశాధికారి జి.శివరామిరెడ్డి, ఆత్మీయ అతిధులుగా కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, హిందూ ధర్మం సమాజ ప్రార్ధన దేవాలయాల సంస్థ వైస్ చైర్మెన్ కే.సోమ కళానాధ రెడ్డి విచ్చేస్తున్నారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి సభను నిర్వహిస్తారని అన్నారు.

## కోవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీ

**కడప, మే 18 :ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగము ఆధ్వర్యములో కోవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించగా, "మేము గుర్తుంచు కుంటాము, మేము మాట్లాడుతాము, మేము నడిపిస్తాము " అనే నినాదముతో ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయము నుండి స్థానిక ఐ టి ఐ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సమస్థ వారు హేచ్.ఐ.వి /ఎయిడ్స్ చట్టము 2017 అమలు చేస్తున్నారని, ఈ చట్టము ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని, ప్రతి జిల్లాలో ఈ చట్టము అమలు చేయుటకు వైద్యా ఆరోగ్య శాఖలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి అంబుడ్స్ మ్యాన్ లాగా వ్యహరిస్తారని, ఎయిడ్స్ మరియు చట్టము పై అవగాహనా కోసమూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తేలిపినారు. అలాగే జిల్లా లేప్రసి, ఎయిడ్స్ క్షయ నియంత్రణా అధికారి డాక్టర్ సగిలి రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా మే నేల మూడవ ఆదివారము అంతర్జాతీయ ఎయిడ్స్ కోవ్వొత్తుల స్మారక దినము నిర్వహిస్తామని, దీని ముఖ్య ఉద్దేశము ఎవరైతే హేచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి తో చనిపోయరో వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఈ వ్యాధి తో బాధపడుతూ ఉన్నారో వారికి మనోధైర్యాన్ని ఇస్తూ, సమాజములో చిన్నచూపు మరియు వివక్ష లేకుండా అవగాహన పేరగాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర అధికారులు, ప్రజల సమన్వయంతో నిర్వహిస్తాం అని చేప్పినారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమామహేశ్వర రావు, డాక్టర్ . శశిభూషణ్ రేడ్డీ, డాక్టర్ ఉబేదుల్లా, మలేరియా అధికారి మనోరమ, జిల్లా సమన్వయం కర్త రమేష్ వైద్యాధికారులు, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, జిల్లా పాజిటివ్ నేట్ వర్క్ సిబ్బంది, ఏ.ఆర్ టి కేంద్రము వైద్యులు, ఎయిడ్స్ నివారణా ప్రోగ్రాం కౌన్సిలర్లు, క్షయ నివారణా మరియు లేప్రసి సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎమ్ లు, క్షేత్ర స్థాఈ సిబ్బంది, జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# బద్వేలులో ఘనంగా తిరంగా యాత్ర





**బద్వేలు, మే 18, ప్రభాతవార్త** పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బద్వేల్ తెలుగుదేశంపార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి , డిసిసిబి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి,కూటమి అసెంబ్లీ అభ్యర్థి రోశన్న , బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు లు మాట్లాడుతూ భారత్‌పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో విజయం సాధించామని ,భారతీయ మహిళల సింధూరం తుడిచేసిన ముష్కరులకు తగిన గుణపాఠం చెప్పామనీ ,యుద్ధములో అమరులైన వీర జవానులకు నివాళులు అర్పిస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ యాత్ర ముందుగా జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు చేరుకుంది. అనంతరం బద్వేలు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి బయలుదేరి భరతమాతకు పూజ చేసి తదుపరి వీర జవానుల స్థూపము దగ్గర అమరులైన సైనికులకు నివాళులు అర్పించి అక్కడ నుండి నాలుగు రోడ్ల కూడలికి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం స్వచ్ఛందంగా స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇంతవరకు ఏ దేశంపై యుద్ధం చేసిన దాఖలాలు లేవని ఇప్పుడు ఆపరేషన్ సింధూర్ పేరుతో నిర్వహించిన దాడి కూడా ఉగ్రవాదులపైనే తప్ప పాకిస్తాన్ పౌరుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. ఈ యుద్ధంతో భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా మారుమోగిందని తెలిపారు. అనంతరం భారత్ మాతాకీ జై అని నినాదాలు చేశారూ. ఈ తీరంగా యాత్ర కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, బీజేపీ టౌన్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఎల్ ఎస్ పి డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి ,ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సింగ సాని విజయ్ కుమార్, అరవ శ్రీనివాసులు రెడ్డి, కనుమర్లపూటి ప్రసాద్, పి ఆర్ టియు డెమొక్రటిక్ అధ్యక్షులు మానుగుంట రవి శంకర్, ఆర్ ఎస్ ఎస్. రామకోటి రాజు, విశ్వహిందూ పరిషత్ పెరుగు వెంకటయ్య, నరసింహులు, అలంగిర్ భాష, తదితర బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్



మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా-50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది. సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలను కున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్-సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక-గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.



**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలి బాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోందీ డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.

**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ జ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెట్లుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొ న్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు.. దేశ సేవలోనూ భాగస్వాములవడం సంతోషంగా ఉంది.. అంటున్నారీ ఆర్మీ కపు.. అప్పట్లో ఈ జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.



## అలసట లేకుండా పని చేయాలంటే !

**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందించేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమి తంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.

**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.



✦. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.

✦ చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.

✦ ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మదుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.





## సమిష్టి కృషితో వైసిపిని బలోపేతం చేద్దాం



**చిన్నమండెం మే 18 ప్రభాతవార్త:**
సమిష్టి కృషితో వైఎస్ఆర్ సిపి ని బలోపేతం చేద్దామనివైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డిలు అన్నారు. చిన్నమండెం మండలం దిగువ గొట్టివీడు గ్రామం దిన్నెమీదపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి యువనాయకుడు భైరవ నాథ రెడ్డి ఇచ్చిన విందులో శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిలు పాల్గొన్నారు. గ్రామంలోని వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో మమేకమై వైఎస్ఆర్ సిపి బలోపేతంపై శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిలు చర్చించారు. మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి సర్పంచ్ రాజమ్మ, సంబేపల్లె వాసుదేవ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు మోహనరెడ్డి, రామమోహన్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, గురుమూర్తి, మల్ రెడ్డి, వెంకటరమణ, భూషణ్, రమణ, కంబళ్ల రమణ, వెంకటేష్, జనార్దన గురుమూర్తి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మృతి చెందడం బాధాకరం



**పీలేరు మే 18 ప్రభాతవార్త :**
పీలేరు మండలం బాలం వారి పల్లి పంచాయతీ కురవపల్లి దగ్గర ప్రమాదవశాత్తు కారు బావిలో పడి ముగ్గురు మృతి చెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జరిగిన ప్రమాదం గురించి పోలీసులను అడిగి వివరాలు తెలుసుకొన్నారు. కర్ణాటక రాష్ట్రం చింతామణి దగ్గర తాండు పల్లికి చెందిన లోకేష్ చలపతి శివన్న సునీల్ తిప్పారెడ్డి ఐదు మంది వీరు తమిళనాడు హోసూరులో ఓ వివాహ కార్యక్రమంలో వంట పని ముగించుకుని పీలేరుకు రావడానికి బయలుదేరే క్రమంలో ఆదివారం ఉదయం సదుం పీలేరు మార్గమధ్యంలో కురవపల్లి దగ్గర కారు అదుపుతప్పి బావిలో పడడంతో చలపతి, శివన్న, లోకేష్ ముగ్గురు మృతి చెందారు. సునీల్ తిప్పారెడ్డి కారు అద్దాలు పగలగొట్టి ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాలను చూచి చలించి పోయారు. కారు ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం వాళ్ళ బంధువులకు అప్పజెప్పాలని పోలీసులను ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచించారు. మృతదేహాలు వారి స్వగ్రామానికి తరలించడం కోసం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి ఆర్థికంగా సహాయం అందించారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బద్వేల్ అర్బన్, మే18 , ప్రభాతవార్త**



చంద్రగిరిలోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యార్థిని అదే కళాశాలలో జూనియర్ అయినటువంటి అగ్ర కులస్తుడు పదే పదే కులం పేరుతో దూషిస్తూ అవమానిస్తునాడని, ఇదేమిటని ప్రశ్నించినందుకు అతన్ని బంధించి హింసించి, మొత్తం స్థాపించి ఆ విద్యార్థిని చంపుటకు ప్రయత్నం చేసిన అగ్రకుల విద్యార్థి నీ కఠినంగా శిక్షించాలని పూలే అంబేద్కర్ రాజ్యాదికారం సమితి అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య డిమాండ్ చేశారు. సమాజంలో జరిగే ఇలాంటి దాడుల పై ప్రతి ఒక్క దళితుడు స్పందించాలని జేమ్స్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని కోరారు. ఇ టువంటివి పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

## ముట్టడిని విజయవంతం చేయండి.

**ఎడ్యుకేషన్ మే 18 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు ఈనెల 21వ, తేదీన బుధవారం జరగబోయే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య కోరారు. ప్రభుత్వం ఇటీవల అసంబద్ధంగా జారీచేసిన 19 20 21 జీవోలను రద్దు చేయాలని, ఇంగ్లీష్ మీడియం కు సమాంతరంగా తెలుగు మీడియం ను కూడా అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:20గా ఉన్నత పాఠశాలలో 1:30 గా ఉండాలనే తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చిన 17 సమస్యలను పరిష్కరించాలని, లేనిచో విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని తెలియజేశారు. ఈ సంద్భంగా ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోగుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గత 30 వారాలుగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాల నేతలను సమావేశపరిచి అభిప్రాయాలు తీసుకుని ఒక దానిని కూడా అమలు చేయకపోవడం, దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సబ్బరాయుడు, జిల్లా ప్రధాకార్యదర్శి కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

**ఎడ్యుకేషన్ మే 18 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో, విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి విద్యార్హతలు సాధించిన నిరుపేదలైన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. 2023లో అప్పటి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులపై దృష్టి పెట్టి అందుకు అనుగుణంగా ఉద్యోగాల భర్తీ చేపట్టిందన్నారు. ఆ తర్వాత నుండి ఇప్పటిదాకా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అందువల్ల నిరుద్యోగులైన విద్యావంతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రమేష్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగులమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం

**సిద్ధవటం మే 18 ప్రభాతవార్త**
మండలంలోని మూలపల్లె క్రాస్ సమీపాన వెలిసిన గ్రామదేవత ఇరుగులమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రమణ మాట్లాడుతూ అమ్మవారి తిరుణాల సందర్భంగా గణపతి పూజ, మహా పుణ్యావాచనం పంచామృత అభిషేకాలు వంటి పూజలు చేసి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని తెలిపారు.



# పుల్లంపేటలో తరంగా ర్యాలీ

**పుల్లంపేట మే 18 ప్రభాతవార్త**
పుల్లంపేట ఎస్బి వీడి ఉన్నత పాఠశాల నుంచి శివాలయం వరకు సాయుధ బలగాలకు మద్దతుగా జాతీయ భద్రత కొరకు ప్రజల భాగస్వామ్యంతో తరంగా ర్యాలీని ఆదివారం నిర్వహించారు. పుల్లంపేటలోని అన్ని వీధుల గుండా జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదాలతో భారత సాయుధ బలగాలకు మేము అండగా ఉంటామని తరంగ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సహల్గామ్ దాడి అనంతరం ఆపరేషన్ పేరుతో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో త్రివిధ దళాల్ మన శత్రుదేశం అయిన పాకిస్తాన్లో పై ప్రపంచం ఎవరు ఊహించని విధంగా దాడి చేయడం తీవ్రవాదులను మట్టు పెట్టడం మనందరికీ తెలిసిందే అన్నారు. ఈ పోరాటంలో కొద్దిమంది సైనికులు మన వైపు నుండి కూడా పరమపదించడం జరిగిందన్నారు. మొత్తం మీదగా ఆపరేషన్ సింధూర కొనసాగుతున్న వేల భారత సైనిక బలగాలకు మేము అండగా ఉంటామని జాతీయ భద్రత కొరకు ప్రజల భాగస్వామితో ప్రతి మండల కేంద్రంలోని వర్గాలతో కలిసి ఈ తరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చంగల్రాజు, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతి నారాయణ,బిజెపి కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, పుల్లంపేట పుర ప్రముఖులు టీచర్ హైమావతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చాపాడు. మే 18. ప్రభాతవార్త**
మండలంలోని పల్లవోలు గ్రామంలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతోపాటు, భారీ వర్షం, పిడుగుపాటుకు బాలాయపల్లి సుబ్రహ్మణ్యం మృతి చెందిన సంగతి తెలిసిందే, ఆదివారం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సుబ్రమణ్యం మృతదేహాన్ని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కూలిన బీసీ వసతి గృహం ప్రహరీ గోడ

**ఆ ప్రాంతాన్ని పరిశీలించిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి జ్యోతి**



**సిద్ధవటం మే 18 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం పెనుగాలుల వర్షం బీభత్సంలో బిసి విద్యార్థినుల వసతి గృహం పై వృక్షాలు పడిపోవడంతో ప్రహరీ గోడ పూర్తిగా దెబ్బతినడంతో ఆ ప్రాంతాన్ని ఆదివారం బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి జ్యోతి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుగాలులు వర్షాలు కారణంగా వసతి గృహం ప్రాంగణంలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలు వర్షాల కారణంగా పడిపోవడంతో ప్రహరీ గోడ వసతి గృహము నేమ్ బోర్డు మరికొన్ని పూర్తిగా దెబ్బతినిపోయాయని వృక్షాలు తొలగింపు కార్యక్రమం సోమవారం పనులు చేపట్టి ప్రహరీ గోడ నిర్మాణ పనుల అనుమతుల కోసం ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి దెబ్బతిన్న ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపడతామని బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి జ్యోతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హాస్టల్ వార్డెన్ లక్ష్మీదేవి అటెండర్ అమల, వాచ్మెన్ పెంచలమ్మ పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ బాధ్యతల స్వీకరణ.

**ముద్దనూరు, మే18, ప్రభాతవార్త:**
మండల విద్యుత్ శాఖ ఏఈగా ఆదివారం అనంతపురం విద్యుత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గుత్తి శ్రీనివాసుల రెడ్డి ముద్దనూరు విద్యుత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రాజా వర్మ జమ్మలమడుగు విద్యుత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లినట్లు పేర్కొన్నారు. మండలంలో విద్యుత్ సమస్యలపై ముందస్తు చర్యలు తీసుకుని విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామన్నారు. మండలంలోని రైతులు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామసముద్రం మే 18 ప్రభాతవార్త**



మండలం అరికల పంచాయతీ అరికల గ్రామంలో వెలిసిన వందలఏళ్ల నాటి చరిత్ర గల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం స్వామి వారి విగ్రహానికి శుద్ధి చేసి స్వామివారికి పలురకాల పుష్పలతో అలంకరణ చేసి అభిషేకలు, అర్చనలు నిర్వహించిన ఆలయపూజారి ఒక్కంట్టం రాజాస్వామి ఘనంగా నిర్వహించారు. రాజాస్వామి మాట్లాడుతూ ఈ ఆలయ చరిత్ర శ్రీకృష్ణదేవరాయల వారి కాలం నాటిదని ఎంతో మహిమ గల స్వామి అని అని అన్నారు . ఆలయానికి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ఇతర జిల్లాల నుండి భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకుంటారన్నారు. స్వామిని వేడుకొని మాకష్టాలు పోవాలని స్వామిని వేడుకుంటే తప్పక పలిస్తాయని రాజా స్వామి తెలిపారు. అరికల గ్రామంలో గత రెండు రోజులుగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలునిర్వహిస్తున్నామని శ్రీ అక్క దేవతలకు పచ్చ, శ్రీ వీరాంజనేయ స్వామికి అభిషేకం, అర్చనలు, ఆకుపూజ ఘనంగా నిర్వహించామన్నారు. గంగమ్మ, చప్పలమ్మదేవతలకు అర్చనలు అభిషేకాలు నిర్వహించామన్నారు. సోమవారం శ్రీ సీతా కోదండరామ స్వామి కళ్యానోత్సవం, మంగళవారం శ్రీ కోదండ రామస్వామి, గంగమ్మ ఊరేగింపు, బుధవారం ఉట్లు తిరణాలు గ్రామపెద్దలు గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తామని. గురువారం దశమి హనుమాన్ జయంతి పర్వదినం రోజున స్వామి వారికి అభిషేకం, అర్చన ఆకుపూజ,తోమాలసేవ తీర్థ ప్రసాదం వినియోగం సాయంత్రం స్వామివారికి అర్చన ఆంజనేయ మాలల విసర్జన జరుగుతుందని రాజస్వామి తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో మండలంలోని ప్రతిఒక్కరూ విచ్చేసి స్వామి వారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ స్థులు కార్యనిర్వాహకులు అర్చకులు రాజా స్వామి తెలిపారు. ఆదివారం రోజున భక్తులకు స్వామి దర్శనం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామిని దర్శించుకున్నవారు రామాంజులు రెడ్డి, నారాయణరెడ్డి జనార్ధనరెడ్డి, సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షులు రామాంజులు గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుండుపల్లెలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**సుండుపల్లె, మే 18, ప్రభాతవార్త:**
మండలంలోఎం కెఆర్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ మరియు క్రికెట్ టోర్నమెంట్ సుండుపల్లె జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మొదటి బహుమతి 1,00,000/ లక్ష రూపాయలు మరియు ద్వితీయ బహుమతి 50,000/ రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ ఆదివారం నుండి టోర్నమెంట్ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల జట్లను నమోదు చేసుకోవాలని, జట్ల నమోదు కోసం 9381145683, 90100 03938,9963368120 నంబర్లకు కాల్ చేసి నమోదు చేసుకోవాలని టోర్నమెంట్ ఆర్గనైజర్లు సలీం,రెడ్డి శేఖర్,అభిషేక్, సాంబ, తిరుపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సింధూర్ విజయోత్సవం సందర్భంగా భారీగా తిరంగా ర్యాలీ

**రామసముద్రం మే 18 ప్రభాతవార్త**
ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించిన కూటమి నాయకులు ప్రజలు మన జాతీయ పతాకానికి గౌరవం, ఆపరేషన్ సింధూరం విజయవంతం, మన వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం గూర్చి తిరంగా ర్యాలీ నిర్వహించారు. దిగువ జడ్పీ హైస్కూల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు త్రివిధ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా ర్యాలీ. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా ఉగ్రవాదులను అనచడానికి మన భారత ప్రభుత్వంఆదేశాలమేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా దేశ రక్షణ అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు సంఘీబావం తెలపడం కోసం మన మండల కేంద్రంలో అందరి సహకారంతో ఈతరంగా యాత్రను నిరహించామని వారు తెలిపారు. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని చెప్పుకోవడానికి గర్విస్తున్నాంర్యాలీలో దారి పొడవునా వందేమాతరం , భారత్ మాతాకీ జై అని నినదిస్తూ. జాతీయ జెండాను చేతపట్టి ముందుకు సాగిన తిరంగా ర్యాలీ. తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశ భక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన బిజెపి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి కృష్ణ మూర్తి, మండల బిజెపి అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా మదనపల్లి రూరల్ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, మండలజనరల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం,నెల్లూరు జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస మోదీ, జనసేన సూరి,సురేష్,నవీన్, పవన్, మంజునాథ్, సుబ్రహ్మణ్యం నాయుడు, గంగాధర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి



**రామాపురం మే 18. ప్రభాతవార్త**
మండలంలోని ఆదివారం పాత రామాపురం సిపిఐ పార్టీ సభ్యుల శాఖ సమావేశం నాగేంద్ర నాయుడు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఐ రాయచోటి నియోజకవర్గం సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు వీధి దీపాలు డ్రైనేజీ వ్యవస్థ ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని గ్రామస్థాయి అధికారులు కాలనీలను సందర్శించి ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ముద్దనూరు, మే18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాజ గురువాయుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003, 2008 సంవత్సర మధ్యకాలంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు అప్పటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా దగ్గర విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. పూర్వ మిత్రులందరు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, మాధవరెడ్డి, వెంకటరమణ, వెంకటరమణమ్మ, సుబ్బారావు, రామమునిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 20న మండల క్రికెట్ టీం సెలక్షన్స్

**వీరబల్లి, మే 18, ప్రభాత వార్త:**
సుండుపల్లిలో జరిగే లక్ష రూపాయలు క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా మండలం నుండి ఒక టీం ను ఎంపిక చేసే ప్రక్రియలో వీరబల్లి మండలం నుండి వీరుబల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మండల క్రీడాకారులను ఎంపిక చేసి క్రికెట్ టోర్నమెంట్ కు పంపనున్నట్లు వీరబల్లి క్రికెట్ క్లబ్ సభ్యులు శ్రీనివాసులు, మల్లికార్జున, సత్య కుమార్, భాస్కర్ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల క్రీడాకారులు మండల టీం సెలక్షన్ కోసం ఈ నెల 20వ తేదీన మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు తమ స్వంత కిట్టు తో హాజరు కావాల్సిందిగా వారు తెలిపారు.

## కూటమి పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

**వేంపల్లె మే,18 ప్రభాతవార్త**



టిడిపి కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ సౌకర్యంగా, సౌలభ్యంగా ఉండేదన్నారు. గత వైకాపా పాలనలో వివిధ రకాల విద్యా ఫౌండేషన్, హైస్కూల్ ప్లస్ ల పేరుతో అయోమయం చేశారన్నారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యను 9 రకాలుగా విభజించి చీలికలు పేలికలుగా చేసిందన్నారు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీఓ 85 రద్దు చేస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ జీఓ ను రద్దు చేయకపోగా మరింత పకడ్బందీగా అమలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ఒక చారిత్రక తప్పిదమని, కూటమి ప్రభుత్వం మాట తప్పిందని తులసిరెడ్డి అన్నారు. దీని వల్ల ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుందని, తెలుగుదేశం పార్టీ పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చుకుంటే సరిపోతుందని ఎద్దేవా చేశారు. ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని, మెగా డిఎస్సీని యధావిధిగా నిర్వహించి, లోప్ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## నేడు నియోజకవర్గ మహానాడు

**పులివెందుల,మే18,ప్రభాత వార్త:**
పులివెందుల లోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు నేడు మధ్యాహ్నం 3:00 గం.లకు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గ మహానాడు కార్యక్రమం జరుగును. కావున పులివెందుల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

## తిరంగ యాత్రను విజయవంతం చేయాలి

**పులివెందుల, మే 18, ప్రభాతవార్త:**
పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారతభూమి పై దాడి చేస్తే పర్యావసానం ఎలా ఉంటుందో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లోని 11 ఉగ్ర స్థావరాలను ఆపరేషన్ సింధూర్ ద్వారా ధ్వంసం చేసి,ముఖ్యమైన ఉగ్రవాదులను అంతమొందించి మన సైనిక శక్తిని ప్రపంచానికి తెలియచేసినందున సైనికుల కు మద్దతుగా పులివెందుల లో మేము సహితం మీ వెంట అంటూ దేశ భద్రతలు ప్రజల భాగస్వామ్యం పేరుతో జరిగే తిరంగ యాత్రను విజయవంతం చేయాలి అని తిరంగ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ సందర్భంగా సైనికులకు,దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ లకు సంఘీభావం తెలియజేస్తూ పులివెందుల తిరంగా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 5:00గంటలకు పులివెందులలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర. నుంచి పూల అంగళ్ళ సర్కిల్ వంకు మువ్వన్నెల జాతీయ జెండా చేతబట్టి తిరంగ యాత్ర జరుగుననీ కావున నియోజకవర్గంలోని పౌరులందరూ పార్టీలక తీతంగా స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**కురబలకోట, మే 18 ప్రభాతవార్త**
మండలంలో శనివారం రాత్రి భారీ వర్షానికి పిడుగుపడి ఇద్దరు మృతి చెందారు. ఇందుకు సంబంధించిన స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి ఏడు గంటల సమయంలో అంగళ్లు లో ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అంగళ్లు టమోటా మార్కెట్ యార్డులో రైటర్‌గా పనిచేస్తున్న ఖాదర్ వల్లి(41) వర్షం పడుతుండడంతో చెట్టు కిందకు వెళ్లాడు. ఆ చెట్టుపై పిడుగు పడటంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు దీంతో ఆయన బ్రతికించడానికి. స్థానికులు విశ్వ ప్రయత్నాలు చేశారు అయినా మృతి చెందాడు. టీ తాగడానికి వచ్చిన తుంగావారిపల్లెకు చెందిన మరో వ్యక్తి కృష్ణప్ప (60) పిడుగుపాటుకు మృతి చెందాడు. ఒకే సమయంలో వేరువేరు ప్రాంతాలకు చెందినవారు ఇద్దరు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అనుముకున్నాయి.

## నీళ్ళు ఇచ్చి పుణ్యం కట్టుకోండి మహాప్రభో

**వీరబల్లి, మే 18, ప్రభాత వార్త:**
మండలంలోని సోమవారం పంచాయతీ వడ్డేపల్లిలో గత నెల రోజుల నుండి నీటి ఎద్దడి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మండలంలో ఇసుక నుఅక్రమార్కులు విపరీతంగా తోలడంతో తమకు నీళ్ల కరువయ్యాయని ఇకనైనా ప్రభుత్వం స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి తమకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని వారు తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన వారు పట్టించుకోలేదని వారు వాపోయారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి తమకు నీటి సమస్య లేకుండా చూడాలని వారు కోరారు.



# రాజ్యాంగ రక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం..

**ప్రొద్దుటూరు అర్బన్, మే 18 ప్రభాతవార్త:**
జనవిజ్ఞాన వేదిక, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నందిని క్లాత్ మార్కెట్ నందు జెవివి కార్యాలయంలో ఆదివారం లాసెట్ అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ఐలు(ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చా కిరణ్ పాల్గొని, లాసెట్ అభ్యర్యుల నుద్దేశించి మాట్లాడారు. భారతదేశ ప్రజలకు రాజ్యాంగమే అత్యున్నతమైనదన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన అవకాశాలు కల్పించారు. రాజ్యాంగ రక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, వివిధరకాల పోటీపరీక్షలకు , ఎంట్రన్స్ ఎగ్జామ్స్ కు జనవిజ్ఞానవేదిక, అయిలు సంఘాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అభ్యర్థులు, అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. జూన్ 5న జరుగు లాసెట్ పరీక్షకు సంబంధించి లా ఆప్టిట్యూడ్, రీజనింగ్, జనరల్ అవేర్నెస్ సబ్జెక్టుల పట్ల అవగాహన కల్పించారు. సబ్జెక్టులను పోటీపరీక్షల నిపుణులు రవి, రాజు, రమణ,హరిత బోధించారు. లా స్టూడెంట్స్ రాష్ట్ర కన్వీనర్ అహ్మద్ మాట్లాడుతూ, లాసెట్ అభ్యర్థులకు ఆన్లైన్,ఆఫ్లైన్ మోడ్ లో ప్రిపరేషన్ కోసం గైడెన్స్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు సునీత,రాజశేఖర్ పాల్గొన్నారు.



### భావ ప్రకటన స్వేచ్ఛ

## ప్రజాస్వామ్యంలో అంతర్భాగమే

(సుప్రీం కోర్టు)

**బద్వేలు లీగల్, మే 18 ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఒక అంతర్భాగం అని ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడటం కోర్టుల యొక్క విధి అని సుప్రీం కోర్టు ధర్మాసనం ఓ కేసులో ఈ తీర్పును స్పష్టం చేసింది. ఓ వ్యక్తి యొక్క అభిప్రాయాలను ఎక్కువ మంది వ్యతిరేకించినప్పటికీ ఆ వ్యక్తి యొక్క భావ ప్రకటనా హక్కును తప్పక గౌరవించాల్సిందేనని పేర్కొనింది. రెచ్చగొట్టేలా పద్యాన్ని సోషల్ మీడియాలో కవితను పోస్ట్ చేశారని ఆరోపిస్తూ ఓ పార్టీ ఎంపీ పై గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యాజ్యమును విచారించిన ధర్మాసనం సమాజంలో భావ ప్రకటన స్వేచ్ఛ అంతర్భాగం అని, ఆ హక్కును గౌరవించాల్సిన అవసరం ఖచ్చితంగా వుందని ఈ సందర్భంగా ఈ కేసులో ఏలాంటి నేరం లేకపోయినప్పటికీ అత్యుత్సాహం ప్రదర్శించారంటూ గుజరాత్ పోలీసుల తీరుపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేస్తూ పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను ప్రతివాదనలతో ఎదుర్కోవాలే తప్ప అణిచివేతతో కాదని కూడా తెలిపింది. సినిమాలు, కవిత్వం, సాహిత్యం, వ్యంగ్యం మనుషుల జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తాయని కూడా పేర్కొనింది. మనుష్యుల ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ లేనపుడు ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం ఎలా సాధ్యమవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. పోలీసులు రాజ్యాంగ ఆదర్శాలకు కట్టుబడి వుండాలని కూడా తెలిపింది. చివరగా ప్రాథమిక హక్కులను పరిరక్షించడం కోర్టుల విధి, ఆర్టికల్ 19(1) ను కాపాడాల్సిన బాధ్యత న్యాయమూర్తులదేనని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (ఇమ్రాన్, ప్రతాప్ గాది ఎదిరి స్టేట్ ఆఫ్ గుజరాత్)

### ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**మదనపల్లె, మే 18 ప్రభాతవార్త:**

జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపూర్ నిర్వహించిన స్నాతకోత్సవంలో మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు తమ సత్తా చాటారు. 2020, 24 బ్యాచ్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు అకాడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. గౌరవనీయులైన గవర్నర్ చేతుల మీదుగా వారు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎం. రమ్యలక్ష్మి, సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఎస్. సాజిద్ మురాద్లు తమ తమ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఇతర కళాశాలల విద్యార్థులతో పోటీపడి ఆదిత్య కళాశాల విద్యార్థులు ఈ ఘనత సాధించడం విశేషం. ఈ విజయం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే. సతీష్ బాబు, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల యొక్క అంకితభావం, కృషి, అధ్యాపకుల ప్రోత్సాహం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని వారు కొనియాడారు.

### ఘనంగా అంతర్జాతీయ

## యోగా దినోత్సవం వేడుకలు

**పీలేరు మే 18 ప్రభాతవార్త :**



షీ దివ్య యోగ విద్యాలయం ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ముందస్తుగా ప్రారంభం. మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు షీ దివ్య యోగ విద్యాలయం ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మీ మరియు న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగ డే ప్రోటోకాల్ పై అనేక మంది యోగ సాధకులకు యోగ ఇన్స్పెక్టర్లకు యోగ టీచర్లకు శిక్షణ ఇచ్చి అన్ని సంస్థలు విద్యాలయాల్లో జూన్ 21న యోగా యోగ డే ప్రోటోకాల్ నిర్వహించుకునే విధంగా శిక్షణ ఇవ్వబడుతుందని అలాగే అలాగే వారిని వివిధ పాఠశాలలకు సంస్థలకు శ్రీ సంస్థ తరఫున జూన్ 21 శిక్షణ ఇవ్వడానికి పంపబడుతుందని తెలియజేశారు. యోగాభిలాషులందరినీ కలుపుకొని యోగ ర్యాలీ కూడా నిర్వహించి ముందస్తుగా ప్రజలలో యోగా దినోత్సవం గురించి అవగాహన కల్పించబడుతుందని అలాగే యోగా కాంపిటీషన్స్ నిర్వహించబడతాయని వివిధ రకాల యోగాకు సంబంధించిన అనేక కార్యక్రమాలను ఈ నెల రోజులు నిర్వహించటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయడం జరిగింది. పీలేరు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవలెనని కోరారు కోటపల్లి రోడ్డులోని షీ దివ్య యోగ విద్యాలయం ఆఫీస్ నందు యోగ శిక్షణ పొందగలచిన వారు సంప్రదించవలెనని కోరారు.

### కనుమలో గంగమ్మ...

## చల్లగా చూడు తల్లీ..!

- అమ్మవారికి దీలు, బోనాలు మోసిన 11వవార్డు ప్రజలు
- గంగమ్మకు మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి ప్రత్యేక పూజలు

**మదనపల్లె, మే 18 ప్రభాతవార్త:**

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి..కనుమలో గంగమ్మ..నీ బిడ్డలను చల్లగా చూడు తల్లీ అంటూ 11వవార్డుకు చెందిన ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతితో కలిసి దీలు, బోనాలతో అమ్మకు, ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జింకా చలపతి మాట్లాడుతూ...ప్రతి ఏటా వేసవిలో 11వవార్డు ప్రజలు అందరూ కలిసి అమ్మవారికి దీలు, బోనాలు మోసి మొక్కులు చెల్లించుకుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది ఆనవాయితీని కొనసాగిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా జీవించాలని కోరుకున్నామన్నారు. వేసవిలో చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లే పిల్లలకు ఎలాంటి ఆపద వాటిల్లకుండా, ప్రతి ఒక్కరికీ మేలు జరగాలని పూజించామన్నారు. కార్యక్రమంలో కిట్ట, ఆంజనేయులు, సూరి, చిన్న ఆంజనేయులు, నారాయణ, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## ఉగ్రవాద దాడిలో బలైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలి





**జమ్మలమడుగు, మే 18, ప్రభాతవార్త:**

పెహల్గామ్ ఉగ్రదాడిలో బలైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరేలా వారి కుటుంబాల కన్నీటి నుంచి పుట్టిన ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ దాడి చేసి విజయం సాధించిన తరుణంలో భారత త్రివిధ దళాలకు, భారత ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాలకు సంఘీభావం ప్రకటిస్తూ జమ్మలమడుగులో జరిగిన తిరంగా యాత్రలో కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంటు ఎన్‌డీఏ కూటమి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, జనసేన జమ్మలమడుగు కన్వీనర్ డా.నాగార్జున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఏ కూటమి నాయకులు, మండల ఇన్‌ఛార్జిలు, అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవులు ఐక్యతతో మెలగాలి

బోడేరామ చంద్రయాదవ్



**ప్రొద్దుటూరు అర్బన్, మే 18 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీకృష్ణాల యంలో ఆదివారం శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసంఘం సమావేశము జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆతిధిగా పాల్గొన్న బీసీవై పార్టీ అధినక్షులు బోడే రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ యాదవులు అందరూ ఇక్యతతో మెలిగి, శ్రీ కృష్ణాలయములో ఆధ్వర్యములో జరిగే శ్రీ కృష్ణ జన్మాష్ఠమ వేడుకలు ఘనంగా జరపాలని, శ్రీ కృష్ణాలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. శ్రీకృష్ణాలయ అధ్యక్షులు బాలసుబ్బరాయుడు యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణాష్ఠమి వేడుకలు గౌరవ వ్యవ స్థాపక అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు, కమిటి సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, యాదావకుల ప్రముఖులు, యాదవ సోదరులు అందరు తమ వంతు కృషి చేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చాలన్నారు. సమావేశము అనంతరం బోడె రామ చంద్ర యుదవును ఆలయ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## భూమిపూజ, జాతరలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దువ్వూరు, మే 18, ప్రభాతవార్త:**

ఆదివారం మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ మండలంలో వివిధ భూమిపూజ కార్యక్రమాల్లోనూ అలాగే గంగమ్మ జాతరలలోనూ పాల్గొన్నారు. మొదటగా మండలంలోని కృష్ణంపల్లె, దువ్వూరు, గుడిపాడు గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో 20లక్షల రూపాయలతో స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు రావడంతో వాటికి భూమిపూజ నిర్వహించారు. 3 స్మశాన వాటికల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 60లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ నిధులతో స్మశాన వాటికల్లో వివిధ రకాల వసతులు కల్పిస్తారన్నారు. అనంతరం చల్లబసాయి పల్లె, సీ.బయనపల్లె గ్రామాల్లో జరిగిన గంగమ్మ జారతలలో పాల్గొన్నారు. పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంల్లో మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, రమణయ్య, రాంబాబు, మోహన్ రెడ్డి, ప్రతాప్ నాయుడు, హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే అర్హత వైసిపికి లేదు

**సంబేపల్లి మార్చి 18 ప్రభాత వార్త**



పలు దఫాలుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి ప్రజల మన్నులనుపొంది రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటునిచ్చిన అనుభవిజ్ఞుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని సంబేపల్లి మండల నాయకుడు దుద్యాల రవీంద్రారెడ్డి అన్నారు ఆదివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు మీకు తెలియదా అని వైసిపి నాయకులను ఉద్దేశించి మాట్లాడారు అనునిత్యం అక్రమ దారుల్లో వెళ్లిన మీరా మాకు నీతి పాఠాలు చెప్పేది అని విమర్శించారు. ఆరోపణలు ఉన్న ఎవరినైనా పిలిచి విచారించే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని తెలుసుకోవాలన్నారు మద్యం గురించి మాట్లాడే అర్హత ఏ కోశాను కూడా వైసీపీకి లేదన్నారు. గత ప్రభుత్వంలో దశలవారీగా మద్యనిషేధం అని ప్రచారం చేసుకొని మద్యం అధిక రేట్లకు పెంచి నిషేధాన్ని మాత్రం గాలికి వదిలేశారు. మంచి మంచి బ్రాండ్లను నిర్వీర్యం చేసి నాణ్యతలేని మద్యాన్ని అధిక రేట్లకు అమ్ముతూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడింది వైసిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సంపద సృష్టించాలన్న అభివృద్ధి చేయాలన్న పథకాలు ప్రవేశపెట్టాలన్న వాటిని అమలు చేయాలన్న అది చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో మన నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు హెచ్ ఎన్ ఎస్ ఎస్ పెండింగ్ పనులు, నియోజకవర్గానికి వెలుగల్లు నీటితో పాటు గండికోట రిజర్వాయర్ నుండి నీరు నియోజవర్గ ప్రజలకు క్రిటికల్ కేర్ యూనిట్ స్పోడస్ స్టేడియం ఇలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తే ప్రజల వద్ద మీకు గౌరవం ఉంటుందన్నారు.

## హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**వేంపల్లె మే,18:(ప్రభాత వార్త)**

ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని, ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న ప్రజలకు సాయం చేసిన వారిని గుర్తిద్దామని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శేఖర్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా క్యాండిల్ లైట్ మోన ర్యాలీ నిర్వహించారు. మేము గుర్తించుకొంటాం, మేము మాట్లాడుతాం, మేము నడిపిస్తాం అనే థీమ్ తో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మే నెల మూడో ఆదివారాన్ని అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవి తో ఎంతో మంది ప్రాణాలు, జీవితాలు కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం, అలాగే హెచ్ఐవి వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ స్మారక దినం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సీ డా.ప్రిస్కిల, తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, సూపర్వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మినీ గోకుల్ షెడ్లు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కలికిరి, మే 18, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంక్షేమం కోసం మంజూరు చేసిన మినీ గోకుల్ షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలికిరి ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ పేర్కొన్నారు. మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన రైతు విమలమ్మ నిర్మించిన మినీ గోకుల్ షెడ్డును స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మంజుల, పశువైద్యాధికారి గిరినాథ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవాజ్ బాషా, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి, హార్టికల్చర్ అసిస్టెంట్ రోసన్ ఆరా, వార్డు మెంబర్ ఎ.శంకరయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**కలికిరి, మే 18, ప్రభాతవార్త:**



మండలంలోని గుట్టపాలెం పంచాయతీ ముర్రేవాండ్లపల్లె గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ ఎల్లమ్మ దేవత జాతర స్థానిక గ్రామ పెద్దలు కంభం ద్వారకనాథ్‌రెడ్డి, కంభం వరుణ్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు చాందినీ బండ్లతో అమ్మవారిని ఊరేగించి సిల్లు బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కోలాటాలు, చెక్కభజనలు, బల్లారి డ్రమ్స్‌తో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించడంతో భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో జాతర విజయవంతంగా ముగిసింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## పాడెను మోసిన ఎమ్మెల్యే

**కురబలకోట మే 18 ప్రభాతవార్త**



కురబలకోట మండలం, అంగళ్లలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడి మృతి చెందిన ఖాదరవల్లికి ఆదివారం అంతక్రియలు నిర్వహించారు. అంతక్రియలో ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొని ఖాదరవల్లి పాడెను మోసారు. ముందుగా ఎమ్మెల్యే భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొని పాడెను మోసారు.

## కడపలో గడపలో విజయవంతం చేస్తాం

**పెండ్లిమర్రి మే 18 ప్రభాతవార్త**

కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం ఔటర్ రింగ్ రోడ్డు పబ్బాపురం పొలంలో 44 మహానాడు ఈ నెల 27,28,29 వ తేదీలలో విజయవంతం చేసేవిదంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన ముందుగా రాయిచోటి మాజీ శాశసన సభ్యులు పాలకొండ రాయుడు రెండు నిముషాలు మోనం పాటించారు.అనంతరం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కడపలో మహానాడు సభకు మూడు చోట్ల స్టల పరిశీలన చేయడం జరిగినది.ఇందులో ఒకచోట కమలాపురం పబ్బాపురం పొలంలో దాదాపు 145 ఎకరాలు స్థలం కమిటీ ఎంపిక చేయడం జరిగినది.ఆనంతరం సభాకమిటి పార్కింగ్ కమిటీ బ్లెడ్ క్యాంప్ హెల్త్ కమిటీ పార్కింగ్ కమిటీ పబ్లిక్ డిజైన్ కమిటీ క్యాటరింగ్ కమిటీలు సమావేశం తీర్మానం చేశారు.ఈ కమిటీ లో ఎవరికి ఏబాధ్యతలు వేసిన ప్రతి ఒక్కరం సమివృష్టితో చేస్తామ అని తీర్మానం చేశారు.ఈ సమావేశం లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ హోమ్ మినిస్టర్ అనిత జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత మంత్రి అనగాని సత్య ప్రసాద్ రెవిన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ విద్యుత్ శాఖ మిగతా రాష్ట్ర మంత్రులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహ రెడ్డి ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఎమ్మెల్సీలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి మిగతా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ

## నారాపుర వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు

**జమ్మలమడుగు, మే 18, ప్రభాతవార్త:**

శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి సుబ్బరామిరెడ్డి ఇందులో భాగంగా ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఒక మోస్తారు వర్షం

**దువ్వూరు, మే 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శని, ఆది వారాల్లో ఒక మోస్తారు వర్షపాతం నమోదైంది. శనివారం రాత్రి సుమారు 26 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే ఆదివారం సాయంత్రం కూడ దువ్వూరు మండలంలో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు తమ పొలాలను దుక్కలు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. గత రెండు నెలలుగా ఎండ వేడిమితో బాధ పడుతున్న ప్రజలకు ఈ వర్షాలు ఎంతో దోహదపడ్డాయని చెప్పవచ్చు.

















తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె,
మొలకలచెరువు, బి కొత్తకోట,
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం, కొండాపురం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 15.05.2025 నుండి 20.05.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086